కథ

# అందం

ఈరోజే నా శోభనం. సాయంత్రం దగ్గర పడుతున్నకొద్దీ నాలో భయం పెరిగిపోతోంది. ఇదేదో ఉద్వేగంతోనో, ఆరాటంతోనో, సిగ్గుతోనో పెరిగే భయం కాదు. నిజంగా భయమే.

సినిమాల్లోనైతే ఇదేదో అపురూపమైందిగా చూపిస్తారు. కథల్లో, నవలల్లో ఇదో అద్భుతమైన ఘట్టంలా వర్ణిస్తారు. నాకున్న పరిస్థితుల్నే వర్ణించగలిగితే ఇకపై శోభనానికంత సీనుండదని మీరే గ్రహించేస్తారు.

నా భర్త అనాకారి కాదనుకోండి. రంగు మంచిదే. కృష్ణుడికీ, రాముడికీ, భీముడికీ...మొదలైన పురాణ పురుషులకుండే పర్మనెంట్ కలర్. ఎత్తు కూడా సుమారమి నాకంటే రెండుమూడంగుళాలు పెద్ద అంటే సుమారు ఐదున్నరడుగులు. లావే కాస్త ఇబ్బంది కల్గించే అంశం. చుట్టుకొలత తెలీదుగానీ బరువో క్వింటాలుతో పోటీపడేదిగా ఉంటుంది. ఇదీ భరించవచ్చునేమో. 'భార్య'ను గదా. కానీ అన్నింటికీ మించి అతని స్వభావమే నన్ను కలవరపెడుతుంది.

పెళ్ళి చూపులైన్నాడే అమ్మతో అనేశాను. 'అతనంటే నాకిష్టంలేదని.'

''లక్షలు పోసి పెళ్ళికొడుకుల్నెక్కడ కొనగలం తల్లీ. ఏదో మన బోటోళ్ళ దొరికిందాంతోనే తృప్తి పడాలమ్మా!'' అంటూ సినిమాల్లో కన్నాంబ లెవెల్లో ఏవేవో భారీ డైలాగులు.

'శ్రీ' ఆగిపోయిన మరబొమ్మలా పాలగ్లాసుతో గదిలో నిలబడ్డాను. మగడనే మనిషి మంచం మీద కూర్చొని వేరుసెనక్కాయలు నోటికీ, చేతికీ శ్రమ కలగకుండా గజం దూరం నుండే చేత్తో అలవోకగా గహ్వరంలోకి విసిరేసుకుంటున్నాడు. అది చూస్తే నాకు జూలో హిప్పోపొటామస్ గుర్తొస్తోంది.

ఏం చెప్పను? డబ్బూ, హోదా లేకున్నా కాస్త విగ్రహమైనా చూసుకోవద్దా? హు! దానికీ రేటుంది గాబోలు. నాన్నకి నేనంటే ప్రేమ. అమ్మకంటే తనే నన్ను బాగా అర్థం చేసుకోగల్డు. అందుకే అక్కడ కదిలించాను.

''ఈ సంబంధం నాకు ఇష్టం లేదు నాన్నా!'' అని.

ఏవిటో ఎప్పుడూ నామాట కాదనని నాన్న కూడా గుమ్మడిలా ఓ దీర్ఘనిశ్వాసం విడిచి ''ఏం చేస్తాం తల్లీ! చేసుకున్నోళ్ళకు చేసుకున్నంత. చదువుకున్నాళ్ళూ (అదేదో పదో తరగతికే పెద్ద చదువులేవో చదివించినట్టు) నీమాట ఏదీ కాదన లేదు. కానీ, ఇప్పుడు నాకా శక్తి లేదమ్మా..'' అంటూ ఆగి, ఆగి డైలాగులు. 'అయినా కుర్రాడ మాయకుడమ్మా. ఈ క్వాలిటీ ప్రపంచంలో ఎక్కడా కొనలేనిది. మాయకులతో వేగటం కష్టం. తెలిసినవాళ్ళతో నెట్టుకురావటం కష్టం. అతనో మట్టిముద్ద లాంటివాడు. ఎంత మంచి విగ్రహంగా చేసుకుంటే అంత బాగా తయారవుతాడు..'' అంటూ చెప్పుకొచ్చాడు.

ఛ! తరాల మధ్య అంతరమంటే మారుతున్న కాలానికనుగుణంగా పిల్లల ఆలోచనలూ మార్తాయని, వాళ్ళూ ఎదుగుతున్నారనే సంగతి ఈ పెద్దలెందుకు గ్రహించరో అర్థం గాదు. వర్తమానాన్ని భూతకాలంతో బేరీజు వేసుకుంటూ యువత భవిష్యత్తుకు అనుకోని శాపాలుగా మారుతున్నారు వీళ్ళు. ఛ! నామీద నాకే కసిగానూ, అసహ్యంగానూ ఉంది. ఈ బాధలో పెళ్ళినుండి ఇప్పటిదాకా జరిగిన తంతులేవీ ఆస్వాదించలేకపోయాను.

ఆయన అమాయకుడన్నమాట ఈరోజు ఊర్నుండి వస్తున్నప్పుడుగానీ అర్థం కాలేదు. పైగా ఏమాత్రం లోకజ్ఞానమూ లేదు.

ఎంత పల్లెటూరివాడైనా, అదే మొదటిసారి బస్సెక్కడమంటే నాకాశ్చర్యమేసింది. ఊరికో బస్సుంటున్న హైటెక్ సీయంకి విషయం తెలిస్తే మూడ్రోజులు మంచినీళ్ళు ముట్టుకోడు.

అలా మొదటిసారి బస్సులోకి అరంగేట్రం చేసిన సదరు నా భర్తగారి పరిస్థితి తలచుకుంటే...

★ ★ ★

కుడివైపు మూడోసీట్లో నా పక్కన సెటిలైపోయాడు మొగుడుగారు. పేరు చెప్పలేదు కదూ! ఎందుకులెండి చెప్పడానికి నాకు సిగ్గేమాత్రం అడ్డు లేదు. **అవసరం లేదు కాబట్టి,** చెప్పను. **మీరే అర్థం చేసుకోండి.**

బస్సు బయల్దేరే ముందు ఊరి వరకూ ఎవరి కబుర్లలో వాళ్ళున్నారు. నా పక్కన కూచున్న ఈ మహాశయుడి మొహం చూడొద్దూ. అమావాస్య ఆకాశంలా వెలిగిపోతుంది. అతడు నన్నానుకొని కూర్చోటమిష్టం లేక కిటికీ వైపు జరుగుతున్నకొద్దీ ఆయన కుతూహలంతో నన్నొరుసుకునేందుకు నన్నివైపు నెట్టుకొస్తూనే ఉన్నాడు.

''ఈ స్థితిలోంచి ఎప్పుడు బైటపడ్తానురా భగవంతుడా!'' అనుకుంటూ ఉక్కిరి బిక్కిరైపోతున్న నా మొర దేవుడాలకించినట్లున్నాడు. సరిగ్గా బస్సు బయల్దేరేముందు ఇద్దరాడవాళ్ళొచ్చి ఆయన్ని లేవమన్నారు.

''ఎందుకు లేవటం..ఇది మా (నన్ను కూడా కలుపుకొన్నాడు) సీటు.'' చాలా మొండిగా, పెడసరంగా అతను.

''మీ సీటేంటి? ఇది ఆడాళ్ళ సీటు'' హక్కుదారులుగా వాళ్ళ అధికారం.

''ఆ! ఈల్లు మా ఆడాళ్ళే. మా ఆవిడ'' నా మెళ్ళోని తాళిబొట్టు గబుక్కున పట్టుకొని ప్రదర్శించాడు.

నేను అవమాన భారంతో చితికిపోయాను. బస్సంతా గొల్లుమంది.

''ఆవిణ్ణి కూర్చోనీవయ్యా! నువ్వు లే!'' వెనకున్నావిడ అమర్యాదగా మాట్లాడ్డం నాకాశ్చర్యమనిపించలేదు.


కొరకొరా చూసినట్లున్నాడు. ఒక్క నిముషం నిశ్శబ్దం తరువాత బస్సులోనివాళ్ళంతా ఆ ఇద్దరాడాళ్ళవైపు వకాల్తా పుచ్చుకున్నట్టు మాట్లాడసాగారు. ఇదే కదా వైచిత్రి. తమకు నష్టం కలగకుండా, మరొకడ్ని ఇబ్బంది పెట్టడమే లోకానికానందాన్నిచ్చే విషయం. వాళ్ళు 'కాకులు'గా మారడంలో వింతేముంది.

పాపం ఈయన తప్పనిసరై, నన్ను వదల్లేక, వదల్లేక అటు కదిలీ ఇటు కదిలీ లేచాడు. నేనేమైనా సపోర్టు చేస్తానేమోననుకొని నావైపూ చూసినట్లున్నాడు. ఇదేమీ పట్టనట్టు నేను కిటికీలోంచి బయటికి చూస్తున్నాను.

ఆ అవకాశం కోసమే చూస్తున్న ఆడవాళ్ళు ఆయన లేచిందే తడవు సర్దుక్కూర్చున్నారు. నేను విలాసంగా కూర్చుని ఈయనేం చేస్తాడోనని గమనించసాగాను.

అందరూ నవ్వుతున్నారు రకరకాలుగా. అందులో ఓ అర్భకుడు కండక్టర్ వెనుక సీట్లో కూచొని ఈయనవైపే వేలు చూపుతూ నవ్వుతున్నాడు.

లేపేశారన్న అవమానమో, నవ్వుతున్నారన్న



ఉ(క్రోషమో, దౌర్జన్యంగా ౧న సీటు నా(క్రమించా రన్న తిరుగుబాటు త ్యవో-కానీ, ఒక్క అంగలో ఆ వేలెట్టి చూ: స్తున్నవాడ్ని చేరుకొని వాడి వీపుమీద ఒక్క గుద్దు గుద్దాడు. అంతే! వాడి నోరు తెరుచుకున్నది తె ుచుకున్నట్లే ఉండిపో యింది. బస్సు మా(త్రం ౯ అడుగు మేర అటూ ఇటూ ఊగింది. బస్సంతా నిశ్శబ్దమలుముకుంది. ఈ నేపథ్యంలో బస్సు స్టార్ట యింది.

ఈయన అమాయకత ్నికి జాలిపడో, బలా నికి భయపడో డోరుకు వ ందువైపున్న టూ సీట ర్‌లో ప్లేసిచ్చారు. కూచుు ్నడు. కుడివైపు సగం బాడీ బయటే ఉంది.

(ప్రపంచంలో ఎప్పుడు అసలు (డైవింగనేదే చూడనట్లు కళ్ళప్పగించే ు (డైవర్నే చూస్తూ కూర్చున్నాడు.

నవాపేటలో బస్సా ిది. పది నిముషాల తర్వాత మళ్ళీ బయలుదే తుందని చెప్పి (డైవరు బస్సు దిగాడు. మగాళ్ళు చాలామంది దిగేశారు. ఇతనూ దిగే ఉంటాడనుకొని చూశాను. ఊహు! ఒక్కడే ఉన్నాడు. ఇంక పనేముంటుంది. నన్ను తినేసేలా చూస్తుంటాడు. అతనితో కళ్ళు కలపా లంటేనే తగని భయం. అందుకే ముందు సీటుకిం దనున్న బిగ్ షాపర్‌లో అమ్మ ఏమేం పెట్టిందో చూసుకోవడంలో లీనమయ్యాను.

బస్సులో గందరగోళానికి ఈ లోకంలో కొచ్చాను.

''అరె! ఓ కండక్టర్ సాబ్! గేర్ రాడ్ కనిపించి చావట్లేదేంటి? నువ్వుగానీ తీశావా?'' కేకలేస్తు న్నాడు (డైవర్.

''బలేవోడివే, గేర్ రాడ్ బోవటమేందీ, జోకు లేస్తున్నావా?'' టిక్కెట్లిచ్చే పనిలోంచి అనవస రంగా డిస్టర్బ్ చేసినందుకు చికాకుపడ్తూ కండ క్టర్.

''అరె! నిజమేనయ్యా బావూ! అగపడట్లే దంటే...'' మరింత కంగారుగా (డైవరు.

''అబ్బ! నీ కుళ్ళు జోకులేంట్రా నాయ్నా!'' అంటూ యధాలాపంగా బానెట్ వైపు చూసి, ఆపై కళ్ళతోనే సర్వే చేసి నోరు తెరుచుకుండిపోయాడు కండక్టరు!

''నీయవ్వ! కిందినుంచా మెకానిక్ సచ్చినోడొ చ్చినాడా?'' గేర్‌లోకొంత (ప్రాబ్లెముందని వాడితో అనటం గుర్తొచ్చినట్టుంది (డైవర్‌కి.

''ఆడెక్కడొచ్చాడు? మనం వున్నంతసేపూ టీ లాగిత్తావున్నాడుగా!'' కండక్టర్ అయోమయం.

''ఇదేంట్రా గొడవ!'' ఏడుపొస్తున్నట్టుంది పాపం (డైవర్‌కి. ''మీరైనా సెప్పండమ్మా! ఈ గేర్ రాడ్ ఎవరైనా పీకేయగా సూసేరా?'' ఆడాళ్ళను ద్దేశించి అడిగాడు.

దోరవేటి

''ఏటీ ఆ పొడుగాటి రా ా?'' మా అయన అడిగాడు.

''ఆ! అదే?'' ఆశగా అ ుడు డ్రైవర్.

''ఏటీ, సివర్న నల్లటి పి ఉంది. అదేనా?'' కన్ఫమ్ చేసుకున్నట్టు ఇతనే.

''అవున్నాయనా! అదే! మరింత ఆశతో డ్రైవర్.

''నేనే పీకేశానండీ!'' తా గా చెప్పేశాడీయన.

''ఆ!'' నోరు తెరుచుకుం ిపోయాడు డ్రైవర్. ఆ తర్వాతేరుకొని అడిగాడు ''ఎందుకు పీకేశావయ్యా మొగుడా?'' నిజం ానే కోపం, బాధ కలగలిసి కళ్ళనీళ్ళు పర్యంతం యాడు.

''ఎందుకేంటండీ! ట సేపణ్ణుంచీ చూస్తున్నా. దాన్ని పీకలేక అ ా ఇటూ లాగుతూ తెగ అవస్థ పడిపోతున్నారు గ దా...''

బస్సు సైతం దిమ్మదిరి చూడసాగింది తన కడుపులో తనకు తెలియకు ండా ఇంత ఘోరం జరిగిపోతుందని ఊహించలేక

★★★

''ఏయ్! పిచ్చిమొద్దూ.. ంకా కూర్చున్నావే. లేచి తయారవ్వు!''

అత్తగారి పలకరింపుతో ఈ లోకంలోకొచ్చిపడ్డాను.

ఈ అత్తా కొడుక్కి తగ్గదే అహ! ఇలా అనకూడదేమో. దీనికి తగ్గ కొడుకే ండూ. తాటకీ సుబాహుల్లా. గంటప్పుడే ఏడం ంది. బలికి సిద్ధమయ్యే మేకపిల్లలా అలం రింపజేసుకోటానికి వెళ్ళాను.

★★★

'కీ' ఆగిపోయిన మరబొ మ్మలా పాలగ్లాసుతో గదిలో నిలబడ్డాను. 'మగ నే మనిషి మంచం మీద కూర్చొని వేరుసెనక్కా ులు నోటికీ, చేతికీ శ్రమ కలగకుండా గజం దూ ం నుండే చేత్తో అలవోకగా గవ్వారంలోకి విసిరేస కుంటున్నాడు. అది చూస్తే నాకు జూలో హిప్పొపొటామస్ గుర్తొస్తోంది.

బతికిపోయాను. నన్ను చూడగానే ఆబగా నా దగ్గరకొచ్చేసి, గటగటా పాలుతాగి ఎత్తుకుపోయి, మంచం మీద ఎత్తేస్తాడేమోనని భయపడ్డాను. 'తిండి' తప్ప మరో ధ్యాస లేనట్టుంది ఈ మానవుడికి. అందుకే అలాగున్నాడు.

''రోట్లో తల దూర్చాను...కర్మ వశమును తప్పింప నెవరి తరము..'' అనుకుంటూ నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్ళి టీపాయ్ మీద గ్లాసు నుంచాను.

''రా! కూర్చో!'' కళ్ళలోని ఆశ మాటల నిండా కూర్చి, తన పక్కన మంచం మీద ప్లేసు చూపించాడు.

నాకు కాళ్ళు వణుకుతున్నాయి. గొంతు తడారిపోయింది. ఇంకాస్సేపు నిల్చుంటే పడిపోతానేమోననిపిస్తోంది. ''బ..బ..భయం..'' అన్నాను. అన్నానేమో!?

అతను లేచాడు. ''భయమెందుకు?'' నన్ను తాకుతాడేమో...శరీరం పట్టుతప్పి పడిపోయింది.

అతడు కంగారుగా నన్ను లేవనెత్తి, మంచం మీద పడుకోబెట్టాడు. నాకు కొద్దికొద్దిగా తెలుస్తోంది. ముఖం మీద నీళ్ళు చిలకరించాడు.

మగత పోయింది. గబుక్కున లేచి కూర్చున్నాను. గుండె శబ్ద తీవ్రత, శరీరంలో కంపన నాకే స్పష్టంగా తెలుస్తున్నాయి.

అతన్ని చూశాను. నన్నే కొరుక్కు తినేట్టు చూస్తున్నాడు. ఆ చూపు సరిగ్గా నా గుండెల మీదే ఉన్నట్టుంది. జారిపోయిన పైటను సరిచేసుకున్నాను.

''సుబద్రా! నువ్వంటే నాకు చానా ఇష్టం. నన్ను చూసేం బయపడకే. నీకిష్టం లేని పని నేనేదీ చేయను...'' సిన్సియర్‌గా మాట్లాడ్తున్న అతని కేసి చూశా.

సిగ్గుపడ్తూ, మొహాన్నో పక్కకు తిప్పుకొని చెప్తున్నాడు.

''నీకు జొరంగా కూడా ఉన్నట్టుంది గదా! ఏం బెంగెట్టుకోకు. పొద్దున్నే మంచి డాక్టరుకి చూపిస్తా! సరేనా?'' నా సమాధానం కోసం చూడకుండా దుప్పటి కప్పి, తను అక్కడే కూర్చున్నాడు.

అతని సిన్సియారిటీ, ప్రేమ చూస్తుంటే హృ యంలో ఏదో కదలిక. ఆశ్చర్యంగా అత చూశాను. నావైపే చూస్తున్నాడు. ఆ చూపు కోరిక లేదు. 'ఆరాధన' కనిపిస్తోంది. కాని, ఆ రమే భయపెడ్తోంది. గబుక్కున ముఖం నిం ముసుగుదన్ని పడుకున్నాను.

★★★

గబుక్కున మెలకువ వచ్చింది. గదిలో లైటు వెలుగుతూనే ఉంది. కాళ్ళమీద ఏదో బరువుగా అనిపిస్తే ప్రయత్నం మీద తలపైకెత్తి చూశాను. ఆయనే..ఆ! మా ఆయనే.

నెమ్మదిగా లేచి పరిశీలనగా చూశాను. నేననుకున్నంత అనాకారేం గాదు. రంగు కాస్త నలుపే గాని, ముఖంలో ఆకర్షణ వుంది. పాత సినిమాల్లో ఎన్.టి.ఆర్.లా ఉన్నారు. ఆయన అమాయకత్వం, అభిమానం, స్వచ్ఛత ఆ అందాన్ని మరింత అపురూపం చేశాయి. ముఖ్యంగా నాపట్ల ఆయనకున్న ప్రేమ ఎంత గొప్పదో రాత్రి సంఘటనే రుజువు చేసింది.

''ఏవండీ!'' అంటూ ఆయన తలమీద చేయేసి లేపే ప్రయత్నం చేశాను, కదల్లేదు.

బహుశా రాత్రంతా మేల్కొన్నారేమో సుఖంగా నిద్రపోతున్నట్టున్నారు. ఆ మొహంలోని పసితనం చూస్తుంటే నిజంగానే ముద్దొస్తుంది.

రెండు చేతులతో తల పట్టుకొని నుదుటి మీద మెత్తగా ముద్దుపెట్టుకున్నాను.

అతడు కళ్ళు తెరిచాడు. నమ్మలేనట్టు నన్ను చూశాడు.

మొదటిసారి నన్ను సిగ్గు ఆవహించింది. విడివడుతున్న నా చేతుల్ని అతను గట్టిగా పట్టుకున్నాడు. అలాగే లేచి నా పక్కన కూర్చున్నాడు. రెండు చేతుల్తో నా ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. తలుపులు దబదబమన్నాయి. ఉలిక్కిపడి విడిపోయాను. అప్పుడు చూశాను గడియారం వంక. అమ్మో! ఏడయ్యిందా?!

★

